



18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

## ఎన్టీఆర్ - కృష్ణా

సోమవారం 7 అక్టోబర్ 2024 పేజీలు 8


### మత్స్యకారుల భద్రతకు

# అత్యంత ప్రాధాన్యత

**ట్రాన్స్‌ఫాండర్లను మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు అందిస్తున్నాం**

**గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సముద్రంలో వేట సాగించే మత్స్యకారుల భద్రత ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు కలిగిన 50 మంది మత్స్యకారులకు ఆది వారం సాయంత్రం నగరంలోని మంత్రి నివాసం వద్ద ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సముద్రంలో వేట సాగించే మత్స్యకారుల భద్రత కోసం కమ్యూనికేషన్ వ్యవస్థ కలిగిన ట్రాన్స్‌ఫాండర్లను మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు కలిగిన యజమానులకు అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన అందరికీ ఈ పరికరాలను అందిస్తామన్నారు. మిగతా 2లో

# దడ పుట్టిస్తున్న

## కూరగాయల ధరలు

**ఏకంగా రూ.100కు చేరువలో..!!**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో పేద,మధ్య తరగతి ప్రజలపై పెనుభారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. ఇప్పుడు కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా.. ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం 2




### కొనకళ్ల సారథ్యంలో..

# ఆర్టీసీకి పునర్ వైభవం

● పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా

(పామర్రు అక్టోబర్ 6 మేజర్ న్యూస్)

వివరాలు 2లో...

# పవన్‌ని కలిసిన ఏపీ ఆర్‌డబ్ల్యుఎస్ ల్యాబ్ ఉద్యోగులు


### ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నపం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యు.ఎస్. శాఖల మంత్రి పవన్ కళ్యాణ్‌ని గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పని చేస్తున్న ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబరేటరీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి కేంద్ర 2





(మొదటిపేజీ తరువాయి)



## కొనకళ్ళ సారధ్యంలో ఆర్టీసీకి పునర్ వైభవం

### ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కొనకళ్ళ నారాయణరావును పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అభినందించారు. విజయవాడలోని ఆర్టీసీ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావును అభినందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా గత ఎన్నికలలో తన గెలుపునకు ఆయన ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. అలాగే ఎంపీగా పనిచేసిన నారాయణరావు నియోజకవర్గం లోని ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. అటువంటి ప్రజాదరణ కలిగిన నాయకునికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్టీసీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం హర్షణీయమని పేర్కొన్నారు. కొనకళ్ళ సారధ్యంలో రానున్న కాలంలో ఆర్టీసీ పునర్ వైభవం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టీసీ మరింత బలోపేతం చేసేందుకు కొనకళ్ళ నారాయణరావు ఎంతో సమర్ధనీయుడని పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పామర్రు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్ కుమార్, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌ని కలిసిన ఏపీ ఆర్‌డబ్ల్యుఎస్ ల్యాబ్ ఉద్యోగులు



కార్యాలయంలో కలిశారు. రాజకీయ ఒత్తిళ్లతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని వాపోయారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి, తమ కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. సమస్య పరిష్కరిస్తామని, పెండింగ్ జీతాలు క్లీయర్ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.

**ఉద్యోగం ఇప్పించండి సార్...**

ఉద్యోగం తిరిగి ఇప్పించి ఆదుకో వాలంటూ జి.సుజన కుమారి అనే దివ్యాంగురాలు పవన్ కళ్యాణ్‌కి విజ్ఞప్తి చేసింది. కడప జిల్లా కమలాపురం ల్యాబ్ లో గత పదేళ్లుగా హెల్పర్ గా పని చేస్తున్న తనను మూడు నెలల క్రితం విధులు నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టుకతో ఒక కిడ్నీ లేదని, బరువులను ఎత్తే పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకు తిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సుజన కుమారి వేడుకున్నారు. వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ అధికారులతో ఈ విషయమై మాట్లాడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు

కేజీ రూ.50 నుంచి 60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత






(మొదటిపేజీ తరువాయి)

ఈ పరికరం బోట్లకు అమర్చడం ద్వారా అనుకోని పరిస్థితుల్లో బోటు ఆగిపోయిన లేదా తప్పిపోయినా బోట్లను గుర్తించడానికి ఈ పరికరం ఎంతో ఉపయోగపడుతుందని, బోటు యజమానులతో సమాచారం ఇచ్చిపుచ్చు కోవటానికి సహాయపడుతుందన్నారు. అంతేకాకుండా ఈ పరికరం సముద్రం లోని మత్స్య సంపద లభ్యతను గుర్తించేందుకు సైతం సహాయపడు తుందన్నారు. మత్స్యకారుల ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని శాటిలైట్ విధానములో పనిచేసే దాదాపు రూ.37 వేల విలువైన ట్రాన్స్పాండర్ పరికరం 60 శాతం కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కలిపి లబ్ధిదారులకు పూర్తి సబ్సిడీతో ఉచితంగా అందిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు వలలుగాని, బోట్లు గాని ఎలాంటి సహాయం అందించలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుం టుందన్నారు. దేశానికి అత్యధిక విదేశీ మారకద్రవ్యం అందిస్తున్నది మత్సశాఖ ద్వారానే అని, దాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.

మత్స్యకారులు జీవనోపాధికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో కామన్ ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అదేవిధంగా త్వరలో మత్స్యకారులకు వేట నిషేధ భృతి అందిస్తామని, 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పింఛన్లు అందిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు కొక్కిలిగడ్డ నాగ రమేష్, మెకనైజ్డ్ బోట్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు మోకా రవి, మత్స్య శాఖ ఎఫ్ డి ఓ వి సత్యనారాయణ, బోటు యజమానులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అగ్గిపెట్టెలకు, కొవ్వొత్తులకు రూ.23 కోట్లు అనేది అసత్య ప్రచారం

**ఆ నిధులు ఖర్చు పెట్టించి మొబైల్ జనరేటర్లకు**

**కొందరు కావాలనే సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారు**

**ఇలాంటి ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ప్రభుత్వ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా**



విజయవాడ, మేజర్ న్యూస్ : వరద సహాయక చర్యల్లో భాగంగా అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులకు రూ.23 కోట్లు ఖర్చు చేశారని సామాజిక మాధ్యమాల్లో కొందరు పనిగట్టుకుని చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఒక ప్రకటనలో ఈ ప్రచారాలను ఖండించారు. అవన్నీ ఫేక్ ప్రచారాలని కొంతమంది ప్రభుత్వంపై బురద చల్లడం కోసం, ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రచారం చేస్తున్నారని వివరించారు. వరదల కారణంలో వరద బాధిత ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా లేక రాత్రిళ్లు ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారని, వారికి రాత్రిళ్లు ఇబ్బందులు తలెత్తకుండా మొబైల్ జనరేటర్లు తలరించి సహాయక చర్యలు చేపట్టామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు చేస్తున్నట్లుగా కేవలం కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు పంపిణీకి రూ.23 కోట్లు వెచ్చించామనడం పూర్తిగా నిరాధారమైంది, అసత్య ప్రచారమన్నారు. ఈ ఖర్చు ప్రధానంగా మొబైల్ జనరేటర్ల కోసం వెచ్చించిందన్నారు. దీంతో పాటు వరద బాధితులకు అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులు కూడా అదనంగా అందించామని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు పనిగట్టుకుని చేస్తున్న ఇలాంటి ప్రచాలను ప్రజలు ఏమాత్రం విశ్వసించకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నిరంతర పర్యవేక్షణతో భక్తజన సంద్రానికి ఏర్పాట్లు



**సౌకర్యాలు పరంగా ఎక్కడ లోటు ఉన్నా వెంటనే గుర్తించి సరిదిద్దుతున్నాం.**

**సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శన ఏర్పాట్లు.**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన.**

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 06, మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో వైభవంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. భక్త జనసంద్రాన్ని ముందే ఊహించి చేసిన ఏర్పాట్లతో సామాన్య భక్తులకు సంతృప్తికరంగా అమ్మవారి దర్శన భాగ్యం లభిస్తోంది. జిల్లా కలెక్టర్ సృజన ఆదివారం పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుతో కలిసి క్యూలైన్లను పరిశీలించారు. భక్తులకు తాగునీరు, పాలు, మజ్జిగ తదితరాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. భక్తులతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని ముందే ఊహించి అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎక్కడ సౌకర్యాలు పరంగా లోటు ఉన్నా వెంటనే గుర్తించి సరిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారి దర్శన భాగ్యం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

అనంతరం కలెక్టర్ జి.సృజన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం కలెక్టర్ ను వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

## ఇంద్రకీలాద్రిపై ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి ఆనం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 06, మేజర్ న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం ఇంద్రకీలాద్రిపై భక్తులకు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సామాన్య భక్తులకు సాఫీగా అమ్మ దర్శన భాగ్యం కల్పించేలా సేవలు అందించాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. భక్తులతో మాట్లాడి అభిప్రాయాలు తీసుకున్నారు. దివ్యాంగులు, వృద్ధులకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల అభిప్రాయాలను తీసుకున్నారు. అనంతరం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకొని వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు.





# టాటా పంచ్ కామో ప్రత్యేక ఎడిషన్‌ను పరిచయం చేసిన టాటా మోటార్స్




**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఎస్యూవీ తయారీదారు అయిన టాటా మోటార్స్ తన టాటా పంచ్ యొక్క ప్రత్యేక, పరిమిత కాల కామో ఎడిషన్‌ను పరిచయం చేసింది. ఈ సందర్భంగా టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ కొత్త సీవీడ్ గ్రీన్ కలర్‌లో వైట్ రూఫ్, ఆర్ 16 చార్‌కోల్ గ్రే అల్లాయ్ వీల్స్ ప్రత్యేకమైన కామో నేపథ్య నమూనాను కలిగి ఉన్న ప్రీమియం అప్‌హోల్‌స్టరీతో అందుబాటులో ఉందని చెప్పారు. ఈ ఎడిషన్ వైర్‌లెస్ ఆండ్రాయిడ్‌తో కూడిన 10.25-అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వంటి ఫస్ట్-ఇన్-సెగ్మెంట్ ఫీచర్లను కూడా పరిచయం చేసిందన్నారు. ఆటో యాపిల్ కార్ ప్లే, వైర్‌లెస్ ఛార్జర్, వెనుక ఏసీ వెంట్‌లు వేగవంతమైన సి-రకం యుఎస్ బి ఛార్జర్, ఆర్మ్‌రెస్ట్‌తో కూడిన గ్రాండ్ కన్సోల్ వంటి కంఫర్ట్-టెక్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది అన్నారు. టాటా పంచ్ కామో రూ. 8,44,900 లక్షల (ఎక్స్-షోరూమ్ ) ప్రారంభ ధర వద్ద అందుబాటులో ఉందన్నారు. పంచ్ కామో ఇప్పుడు టాటా మోటార్స్ వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చునని చెప్పారు. టాటా పంచ్ 2021లో ప్రారంభించినప్పటి నుండి, పంచ్ దాని అద్భుతమైన డిజైన్, బహుముఖ ఆకర్షణీయమైన పనితీరు, విశాలమైన ఇంటీరియర్స్, సంపూర్ణ భద్రతకు చాలా ప్రశంసలు అందుకుందన్నారు. కీలకమైన ఎస్యూవీ అట్రిబ్యూట్‌లను విజయవంతంగా డెమోక్రటైజ్ చేయడం ద్వారా, కాంపాక్ట్ ఫుట్‌ప్రింట్‌లో ఒక సమగ్ర ప్యాకేజీని అందించడం ద్వారా ఇది కొత్త సెగ్మెంట్‌ను స్థాపించిందని తెలిపారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే వసంత



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండల పరిధిలో రెడ్డిగూడెం, రాఘవపురం, కూనప రాజు పర్వ, తదితర గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదివారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి పలువురు టిడిపి నాయకు లను పరామర్శించారు, కొత్త రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉయ్యూరు బోసిరెడ్డి తనయుడు అంజిరెడ్డి అకాల మరణం చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వసంత పరామర్శించారు. అంజిరెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరంలోటని వ్యాఖ్యానించారు. రెడ్డిగూడెం గ్రామానికి చెందిన నడకుదురు బ్రహ్మం చారి ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కూనపరాజు పర్వకు చెందిన మడిమల సుబ్బారావు చనిపోగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కూనప రాజు పర్వ కు చెందిన మెరుగు రవి ఇటీవల రోడ్డు ప్రమా దంలో గాయపడగా వారి పరామర్శించారు. రాఘవపురాని గ్రామం చెందిన ఉయ్యూరు రత్తారెడ్డి ఇటీవల గాయపడగా ఆయన పరామర్శించి యోగక్షే మాలు ఎమ్మెల్యే వసంత తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర్రెడ్డి, జానల పాటి వేణుగోపాల రెడ్డి,పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటిపట్ల శ్రద్ధ వహించాలి



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండల పరిధిలో రుద్రవరం గ్రామపంచాయతీ లో గల సాయం పాలెం సి ఎస్ ఐ చర్చి వద్ద గ్రామ పెద్దల సహకారంతో అభ్యుదయ యువశక్తి సంఘం ఆధ్వర్యంలో సిరి ఆప్టికల్స్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించడం మైనది, ఈ శిబిరంలో తలనొప్పులు, మెడ నొప్పులు, కంటి మసకలు కంటి దురదలు, ఉన్న వారిని కంటి వైద్యులు పల్లెపాం లక్ష్మీ కుమారి పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరంలో 80 మంది కి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 15 మందిని ఆపరేషన్ నిమిత్తం విజయవాడ చైతన్య కంటి ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగింది, ఈ శిబిరంలో సి ఎస్ ఐ చర్చి పాస్టర్ సుధాకర్ రాజు ఎస్ డి ఏ పాస్టర్ జి దేవానందం ఈ శిబిరాన్ని ప్రోత్సహించారు, ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బి.కృష్ణారెడ్డి, ముక్కాల వాసు, మాజీ సర్పంచ్ బయ్యర్ల యోహాను, పి.మార్కండేయులు, వీరమల్ల సుధాకర్,జరబల జమలయ్య, చింతిరాల వెంకటేశ్వరరావు, సిరి ఆప్టికల్స్ ప్రొప్రైటర్ వి సురేష్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేకాట శిబిరాలపై నందివాడ పోలీసుల మెరుపు దాడి

**నందివాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని పేకాట శిబిరంపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఎస్సై కుడిపూడి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం తనకు వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందిని వెంటపెట్టుకొని మండలంలోని వెన్ననపూడి, రామాపురం గ్రామంలో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకొన్నారు. అనంతరం వారి వద్ద నుండి రూ.3440 ల నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.మండలంలో ఎవరైనా జూదం నిర్వహిస్తే సహించలేదని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## లలితాత్రిపుర సుందరీదేవిగా దర్శినమిచ్చిన దుర్గాదేవి

**ఘంటశాల, మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని శ్రీకాకుళంలో వేంచేసియున్న ముదిరాజుల రామాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గాభవానీ దేవీ నవరాత్రుల మహోత్సవంలో భాగంగా 4వ రోజు ఆదివార లలితత్రిపురసుందరీ దేవిగా దుర్గాదేవి భక్తులకు దర్శనిమిచ్చారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ పీటల మీదు కోడి చినవెంకటస్వామి, చినకృష్ణవేణి దంపతులు కూర్చొని విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.. అలాగే ప్రతి రోజు ఉదయం 9.00 గం?లకు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన వారు ముందుగా కమిటీ వారిని సంప్రదించాలని కోరారు.

## 21,768 మంది వరద బాధితుల బ్యాంకు ఖాతాల్లో పొరపాట్లు

### సరిచేసి నేటి నుండి వారి ఖాతాల్లో వరద సాయం జమ

### వెల్లడించిన అధికారులు

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఇటీవల విజయవాడ వరదల్లో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుల్లో 21,768 మంది బాధితులు తమ బ్యాంకు ఖాతాలను తప్పుగా నమోదు చేసినట్లు అధికారులు గుర్తించారు. వాటిని మళ్లీ క్షేత్రస్థాయిలో బాధితులతో తనిఖీ చేసి సరిచేశారు. ఈ బాధితులందరికీ సోమవారం సాయంత్రానికి వారందరి ఖాతాల్లోకి వరద సాయం జమ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీరి ఖాతాల్లోకి మొత్తం రూ.18,69,89,000ల సొమ్ము జమ చేయనున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. వరదల్లో నష్టపోయిన బాధిత ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తప్పనిసరిగా సాయం అందించాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారని, ఆ ప్రకారం ప్రతి ఒక్కరికీ సాయం అందుతుందని చెప్పారు. బాధితులెవ్వరూ ఆందోళన చెందాల్సిన పని లేదని వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**కంచికచర్ల అక్టోబర్ 6 మేజర్ న్యూస్ :** పరిటాల పైలాన్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. జుజ్జూరు గ్రామానికి చెందిన కె వీరభద్రం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కంచికచర్ల వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా విజయవాడ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వీరభద్రం కాలుకి తీవ్రంగా గాయమైంది. అతనిని చికిత్స నిమిత్తం విజయవాడ హాస్పటల్‌కు తరలించారు

## నేటి నుండి ప్రజాప్రతినిధులకు శిక్షణా తరగతులు

**పామర్రు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ 2024 - 25 పథకం క్రింద గ్రామపంచాయతీలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పమిడిముక్కల మండల పరిషత్ అభివృద్ధి అధికారి విఠల్ పాల్ తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ నుండి ఉపసర్పంచి, ఒక పురుష వార్డు సభ్యుడు, ఒక మహిళా వార్డు సభ్యురాలు ఈ శిక్షణకు హాజరు కావలసి ఉందన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో ఒక బ్యాచ్ గాను, 9.10 తేదీల్లో రెండవ బ్యాచ్ కు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందన్నారు. శిక్షణకు హాజరయ్యే ప్రజాప్రతినిధులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రతి గ్రామపంచాయతీ నుండి ఉపసర్పంచ్ తో కలిపి మొత్తం ముగ్గురు సభ్యులు తప్పనిసరిగా ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఎండిఓ విజ్ఞప్తి చేశారు.

## రేపే జాబ్ మేళా

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రి కళాశాలలో మంగళవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి నరేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌బిసి) జిల్లా ఉపాధి కల్పనా శాఖ డిఆర్‌డిఎ సీడ్ ఆఫ్, ప్రభుత్వ డిగ్రి కళాశాల అవనిగడ్డ సంయుక్త ఆద్వర్యంలో జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ డిగ్రి కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి డి విక్టర్ బాబు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి నరేష్ కుమార్, ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డి ఉమారాణి లు సంయుక్తంగా తెలిపారు. ఈ జాబ్ మేళాలలో టెక్నో టాస్క్ బిజినెస్ సెల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ మిని లిమిటెడ్, నవతా రోడ్ ట్రాన్స్‌ఫర్ట్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఈ కంపెనీలలో ఉద్యోగాలకు 10 వ తరగతి, ఇంటర్, డిగ్రి, పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసిన 18 సం॥ నుండి 20 సం॥ వరకు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు 10 వేల రూపాయల నుండి 18 వేల రూపాయల వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ఈ నెల 8 వ తేది నిర్వహించే జాబ్ మేళాకు హాజరైన అభ్యర్ధులకు ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఆశక్తి కల వారు బయోడేటా ఫారంతో పాటు ఆధార్, సర్టిఫికేట్ జిరాక్స్‌లతో రావాలని, మరిన్ని వివరాలకు 6300618985 గానీ 7995534572 గానీ సంప్రదించాలన్నారు.

## మరియమ్మ కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** రాఘవాపురం గ్రామం లో దళితవాడ లో గల చింతరాల మరియమ్మ కుమారుడు శివ చెట్టు పై నుంచి కింద పడటంతో తన నడుము నుంచి కాళ్ల వరకు చల్లని కోల్పోయాడు, అప్పటినుంచి మంచానికి అంకితమైన శివ వారి కుటుంబం ఆర్థిక కంగా చితికిపోయింది వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని విషయం తెలుసుకున్న వసంత కృష్ణ ప్రసాద్ సైన్యం విజయబాబు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి ఉయ్యూరి వెంకటేశ్వర రెడ్డి (పెద్దబాబు) పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు ఈ కార్యక్రమంలో మాతంగి రామారావు, చాట్ల అచ్చయ్య చిట్టేటి కృష్ణ, పల్లి పాగు రమేష్, ప్రణయ్ కుమార్ రెడ్డి సుకుమార్ రెడ్డి మరికొంతమంది టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా నడకుదిటి జన్మదిన వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మోపిదేవి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదిటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ కార్యాలయంలో నడకుదిటి జనార్ధనరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్‌ను బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మండలి బుద్ధప్రసాద్ నడకుదిటిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు (కన్నయ్య), చెంద్రా వెంకటేశ్వరరావు, దాసినేని శ్రీనివాసరావు, మొగల్ మురాద్ బేగ్, గుడివాక మల్లిఖార్జునరావు, బొప్పన నాగేశ్వరరావు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు దుప్పట్లు, దోమ తెరలు పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గత నెలలో సంభవించిన వరదలకు నష్టపోయిన వరద బాధితులకు ఐసిఈఎ తిరువూరు వారి ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబాల వారికి 2 వేల మందికి దుప్పట్లు, దోమ తెరలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక వరద బాధిత కుటుంబాలకు ఐసిఈఎ ప్రతినిధి కమ్మిలి తారక రామారావు ఆధ్వర్యంలో వడుగువారిపాలెం, దక్షిణచిరువోల్లంక, పాతూరు, హరిజనవాడ, అయ్యవారిపాలెం, యానాది కాలనీ, మేడిలంకతో పాటు అవనిగడ్డ 7 వ వార్డులోని కరకట్ట కింద వరద బాధితులకు, పులిగడ్డలోని స్తూపం కింద వరద బాధితులకు దక్షిణ చిరువోల్లంక సర్పంచ్ సనకా సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా దుప్పట్లు, దోమ తెరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ జాహ్నవి, నడకుదిటి నరేంద్ర, సనకా అచ్చుతరామయ్య, మల్లేశ్వరరావు, అప్పికట్ల తారక మస్తాన్, వి నరసింహారావు, డి మణిచంద్, తదితరులు పాల్గొన్నారు.

## భక్త పారవశ్యంలో ముంచెత్తుతున్న తాళం భజన



**ఘంటశాల, అక్టోబర్ 6, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిట్టూర్పు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ భ్రమరాంబ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న కృష్ణా గుంటూరు జిల్లాల స్థాయి తాళం భజన, మురళీ పోటీలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తుతున్నాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గుత్తికొండ వరప్రసాద్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయలకు మరుగున పడకుండా కాపాడటానికే ఈ భజన, మురళీ కోలాటాలన్నారు. ఆదివారం 4వ రోజు కొడాలికి చెందిన వేణుగోపాల భజన సమాజం, చిట్టూర్పుకు చెందిన సీతారామాంజనేయ బాల భక్త భజన సమాజంలు తాళం భజనలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈనెల 3వ తేదీన ప్రారంభమైన ఈ తాళం భజనలు, మురళీకోలాటాలు 11 వతేదీ వరకు నిర్వహిస్తామని, 13 న సాయంత్రం మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని భాలశౌరి, స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ పోటీలలో 40 తాళం భజన సమాజాలు, 9 మురళీకోలాటం సమాజాలు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్లో చిట్టూర్పులో జరిగే ఈ పోటీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసు కొనివెళ్ళనున్నట్లు తెలిపారు. వచ్చే దసరాకు ప్రభుత్వమే ఈ కార్యక్రమాలు నిర్వహించేలా ముఖ్యమంత్రి ని కోరతామన్నారు.

# ప్రధానమంత్రి లోన్ వచ్చిందని మోసం



**గన్నవరం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** హలో.. శివ శంకర్ గారేనా.. మేం విజయవాడ బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాం. మీకు ప్రధానమంత్రి లోన్ 5,00,000 మంజూరు అయింది. వెంటనే మీ బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార జిరాక్స్ పెట్టండి. ముందుగా నా అకౌంట్ కి రూ.15 వేలు ట్రాన్స్ ఫర్ చేయండి.. ఒక్కరోజులో ఐదు లక్షలు మీ అకౌంట్లో జమ అవుతుంది. ఈ మాటలు విన్న శివశంకర్.. కష్టాల్లో ఉన్నాం కదా.. 5 లక్షలు వస్తాయనే నమ్మకంతో.. అతను చెప్పిన నెంబర్ కు వెంటనే డబ్బులు పంపారు.. రెండో సదరు నెంబర్ కి ఫోన్ చేశాడు శివ శంకర్. ఇంకా లోన్ డబ్బులు పడలేదు ఏంటి అని అడిగాడు. చిన్న ఇబ్బంది వచ్చింది మరో 5000 నేను చెప్పిన నెంబర్కు పంపండి వెంటనే 5,00,000 మీ అకౌంట్లో జమ చేస్తాడు అని నమ్మబలికాడు. వెంటనే 5000 పంపాడు. అంతే అప్పటి నుంచి రెండు నెలలుగా అతనికి డబ్బులు రాలేదు. ఫోన్ చేసిన వ్యక్తులు ఫోన్ తీయడం మానేశారు. ఇలాంటి సైబర్ మోసం గన్నవరం మండలం కేసరపల్లి లో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే... గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన నేరుసు శివ శంకర్ అనే వ్యక్తి ఫోన్ నెంబర్ ను సేకరించి ఆగస్టు 10వ తేదీన ఫోన్ చేశారు.నాపేరు ఎన్ కె నాయుడు అని, విజయవాడ బ్యాంక్ నుంచి చేస్తున్నామని.. మీకు ప్రధానమంత్రి స్కీం కింద రుణం ఐదు లక్షల వచ్చిందని శివశంకర్ కు చెప్పాడు. అతని ఫోన్ నెంబర్ 8826868429. ఈ నెంబర్ తో రెండుసార్లు ఫోన్ చేసి రుణం కావాలంటే ముందు 15000 కొట్టమని చెప్పాడు. అతని మాటలు వింటే డబ్బులు ఎకౌంట్లో పడిపోయినట్టే అన్న విధంగా చెప్పడంతో నమ్మిన శివశంకర్ 15,000 అప్పు చేసి మరీ అతనికి పంపాడు. ఆ తర్వాత రెండు రోజులకు రుణం రాకపోవడంతో ఫోన్ చేయగా, చిన్న ఇబ్బంది వచ్చిందనీ, 7981196976కు మరో ఐదు వేలు పంపితే వెంటనే మీ అకౌంట్లో 5 లక్షల పడిపోతాయని చెప్పాడు. అంతే శంకర్ ఆలోచించకుండా 5000 ఆ నెంబర్ కు పంపేశాడు. ఇది జరిగి రెండు నెలలు అవుతున్న ఇంతవరకు రుణం రాలేదు. సదరు వ్యక్తులు ఫోన్లు తీయడం మానేశారు. ఈ విషయాన్ని తన స్నేహితులకు చెప్పగా ఎవరో తెలివిగా నిన్ను మోసం చేశారని చెప్పడంతో విని ఆవేదనకు లోనయ్యాడు శివశంకర్. ఇలాంటి సైబర్ మోసాలు ఎన్నో జరుగుతున్నాయి. ఐదు లక్షలు రుణం వస్తుందంటే ఎక్కడ నుంచి వస్తుందనే వివరాల్లోకి వెళ్లకుండా డబ్బులు పంపించి మోసపోవాల్సి వచ్చిందని చెప్పాడు. సైబర్ మోసాల్లో... ఇదొక మోసంగా చెబుతున్నారు. అస్సాం, గుజరాత్, బీహార్ ప్రాంతాలకు చెందిన దొంగలు మన ఫోన్ నెంబర్లను యాక్ చేసి లోన్లు ఇస్తామని డబ్బులు దండుకుంటు న్నారు. ఇప్పటికైనా యువకులు మేలుకొని ఇలాంటి మోసాల బారిన పడొద్దని కోరుతున్నారు.



## విద్యుదాఘాతంతో వరిగడ్డి వామి దగ్ధం

**ఘంటసాల, అక్టోబర్ మేజర్ న్యూస్:** విద్యుదాఘాతం కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో 10 ఎకరాల వరి గడ్డివామి దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ఘాటకం ఏ కాలనీలో చోటుచేసుకుంది అవనిగడ్డ అగ్నిమాపక శాఖ వారు అందించిన వివరాల మేరకు ఘంటసాల గ్రామంలోని ఘోటకం ఏ కాలనీ (జామియా మసీదు సమీపం)లోని గాజుల శివ వెంకటేశ్వరరావు చెందిన వరిగడ్డివామికి విద్యుదాఘాతం కారణంతో ఆదివారం మధ్యాహ్నం నిప్పంటుకుంది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే అవనిగడ్డ అగ్నిమాపక శాఖకు సమాచారం అందించటంతో అగ్నిమాపక శాఖ ఇంచార్జ్ అధికారి బి.బాలమురళీకృష్ణ పర్యవేక్షణలో సిబ్బంది సంఘటనా ప్రాంతానికి వచ్చి మంటలను అదుపు చేశారు. మొత్తం 10 ఎకరాల వరి గడ్డివామి దగ్ధం కాగా, రూ.130 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు బాలమురళీకృష్ణ తెలిపారు. ఒక పూరిల్లు, గడ్డి వామి దగ్ధం కాకుండా కాపాడినట్లు ఆయన తెలిపారు.

## సుభానీకి ఆర్థికసాయం అందిస్తున్న రావెళ్ల ఉదయ్ కుమార్



**చల్లపల్లి, అక్టోబరు 6, మేజర్ న్యూస్ :** రావెళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చల్లపల్లి నారాయణరావు నగర్కు చెందిన సుభానీ రెండు కిడ్నీలు పాడయిపోయి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరగాల్సి ఉండటంతో రావెళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్మన్ రావెళ్ల ఉదయ్కుమార్ రూ.25వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పరుచూరి సురేష్బాబు, మోర్ల శివ, నిడమానూరి శ్రీకాంత్, కొల్లి హర్ష, ఉరిమి విశ్వనాథ్ పాల్గొన్నారు. విశాఖపట్నంలో ఫౌండేషన్ సభ్యులు నరసింహారావు ద్వారా క్యాన్సర్ బాధపడుతున్న భాగ్యలక్ష్మికి రూ.10వేలు సాయమందించారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తాం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెల 7 వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

## శ్రీమహాచండీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** శ్రీదేవీ శరన్న వరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో అమ్మవారు శ్రీమహాచండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు మామిళ్లపల్లి శివరామకృష్ణ అమ్మవారికి విశేష అలంకారాలు, పూజలు చేశారు. మహిమాన్విత శైవక్షేత్రం నడకుదురు శ్రీపృథ్వీశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీబాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారికి విశేష పూజలు చేశారు. చల్లపల్లిలోని శ్రీఅన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో, లక్ష్మీపురంలోని శ్రీదుర్గాపార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో ఉత్సవ పందిళ్లలో అమ్మవార్లకు పూజలు జరుగుతున్నాయి.

## మైమరపించిన అమ్మవార్ల అలంకారాలు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజైన ఆదివారం అమ్మవార్లకు చేసిన అలంకారాలు భక్తులను మైమరిపించాయి. అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ పార్వతీ దేవిని లలిత త్రిపుర సుందరి దేవిగా, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ధాన్యలక్ష్మిగా, అలంకరించారు. అలాగే గీతా మందిరంలోని వాసవి మాతను లలిత త్రిపుర సుందరి దేవిగా, లలితా దేవిని ధైర్యలక్ష్మి దేవిగా అలంకరించారు. అమ్మవార్ల అలంకారాలను దర్శించడానికి భక్తులు బారులు తీరారు.



# గజలక్ష్మీ దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవార్లు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దివి సీమలోని అమ్మవార్లు గజలక్ష్మీ దేవిగా దర్శనం ఇచ్చారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు అయిన ఆదివారం రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి దేవాలయంలో అమ్మవారిని ఆలయ అర్చకులు ఘంటశాల సంతోష్ పవన్ కుమార్ శర్మ అమ్మవారిని గజలక్ష్మీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం, సాయంత్రం విశేష పూజలు అనంతరం కుంకుమ అర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని సామూహికంగా లలిత సహస్ర నామ పారాయణం చేశారు.

గ్రామదేవతగా వీరాజిల్లుతున్న లంకమ్మ అమ్మవారిని దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు గజలక్ష్మీ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. 5వ వార్డులోని కంచి కామాక్షమ్మ అమ్మవారి ఆలయంలో, 3వ వార్డులోని రామాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని, మండల పరిధిలోని వేకనూరులోని మాదివాడ వారి అంకాలమ్మ అమ్మవారి లలితా దేవిగా, ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పార్వతి అమ్మవారిని, మోదుమూడి గ్రామంలో ఆదిశేషుని దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవార్లను గజలక్ష్మీ దేవిగా అలంకరించి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. రాజశేఖర స్వామి దేవస్థానం, లంకమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయాల కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు స్వయంగా పర్యవేక్షించగా ఆయా ఆలయాల్లో ఉత్సవ కమిటి నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## శివాలయం, వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం

**పెడన మేజర్ న్యూస్ :** పట్టణంలో వేంచేసియున్న శ్రీ గంగాపార్వతి సమేత ఆగస్తేశ్వరస్వామి, వేణుగోపాల స్వామి అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగిందని ఆలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బళ్ల ప్రసాద్ తెలిపారు ఈ మేరకు శివాలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాబోయే కార్తీక మాసం సందర్భంగా సమీక్ష సమావేశం లో జరిగిన ఎజెండాలోని అంశాలను అభివృద్ధి కమిటీ సభ్యులు ఆమోదించటం జరిగిందని తెలిపారు. భక్తుల మనోభావాలకు ఇబ్బంది లేకుండా కార్తీక మాస నెల రోజుల పాటు స్వామి వారికి విశేష పూజలతో పాటు వాలంటీర్ సేవలు కూడా అందించాలని అభివృద్ధి కమిటీ వారు తీర్మానించడం జరిగింది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షులు బొడ్డు దీక్షానందుడు,సభ్యులు కట్టామూర్తి, సింగరాజు ప్రకాష్, శ్రీనివాస్ వీణం, మామిడి ప్రసాద్, పటమట బలరాం, కూనపరెడ్డి శ్రీనివాస రావు,తమ్మ భీమయ్య, ఇమ్మడి నాగపోతరావు,ప్రధాన అర్చకులు గూడూరు అగస్తయ్య, శివ దత్తుడు, వాసా సాంబశివరావు, కొల్లూరు గుప్తా,కొత్త నవీన్, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శివ సాయి క్షేత్రంలో అన్నపూర్ణాదేవి అలంకారం

### పూజలు నిర్వహించిన మాజీ ఉపసర్పంచ్ దంపతులు



**కంచికచర్ల అక్టోబర్ 6 మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని స్థానిక శ్రీ శివ సాయి క్షేత్రంలో వేంచేసి ఉన్న పార్వతి అమ్మవారు ఆదివారం అన్నపూర్ణ దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అలంకరణ పూజా కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చాపా సత్యనారాయణ,లక్ష్మి ప్రసన్న దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర అర్చకులు కాకాని హనుమత్ సుమన్ ఉదయం,సాయంత్రం అమ్మవారికి విశేష పూజలు, కుంకుమ అర్చనలు నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. భక్తులందరూ శరన్నవరాత్రులలో నిత్యం జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృప,కరుణ, కటాక్షములు పాత్రులు కావాలని అర్చకులు సుమన్ కోరారు.అమ్మవారి పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే పశువుల హాస్పిటల్ రోడ్ లో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రుల మండపం వద్ద భారీ అన్న సమారాధన జరిగింది.

## శ్రీలలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** శ్రీలలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో నాల్గవ రోజు ఆదివారం కనక దుర్గమ్మ భక్తులకు దర్శనం ఇచ్చింది.పూర్వం భండాసురుడు అనే రాక్షసుని సంహారానికి ఆదిశక్తి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అవతరించింది. బంటుమిల్లి శ్రీ కనక దుర్గ దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం, ప్రసాద వితరణ వగైరా హైదరాబాదు వాస్తవ్యులు పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, సౌజన్య దంపతులు నిర్వహించారు. దశరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్యమైన అమ్మవారి అవతారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారు సింహాసనంపై కూర్చుని ఉండగా లక్ష్మీ సరస్వతులు వింజామరలు వీస్తుండగా బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ఆమె దర్శనం చేసుకుంటారు. చేతిలో ఆయుధాలతో పాటు చెరుకుగడ పట్టుకుని భక్తులను లాలించి పాలిస్తుందని చెబుతారు. ముగ్గురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ అని లలితా దేవిని పూజిస్తారు. ఆమె ఒడిలో కుమార స్వామి కూర్చుని వుంటాడని అందువల్ల ఆమెను స్కంద మాత అని కూడా పిలుస్తారు. సంతానం కోసం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిని పూజిస్తే సంతానం కలుగుతుందని అంతేకాకుండా ఈమెను పూజిస్తే ఈతి బాధలు వుండవని, సరస్వతీ, మహా లక్ష్మీ, దుర్గను కూడా పూజించినట్లు అవుతుందని చెబుతారు. ప్రశాంతమైన చల్లని చూపుతో లలితా దేవి భక్తులకు అభయం ఇస్తుంది, మరోప్రక్క దుష్ట సంహారం చేస్తుందని ఆమె అవతార పరమార్థం ఏమిటో భక్తులకు తెలియచేస్తుందని చెబుతారు. మహిళలు కుంకుమ పూజలు, శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేస్తారు. బంటుమిల్లి శ్రీ కనక దుర్గ దేవాలయం ధర్మకర్త శ్రీ గరికిపాటి కూనారావు దశరా శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## ఆకట్టుకున్న 'మాతృ అర్చన'



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా నాల్గవ రోజైన ఆదివారం ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ పార్వతీదేవి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు సహస్రనామ కుంకు మార్చనలు, నగరేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన మాతృ అర్చన కార్యక్రమంలో చిన్నారులు తమ తల్లులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించారు. సాయంత్రం ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం సభ్యులు శ్రీ లలితా సహస్రనామ పారాయణ గావించారు. సినీ నటి చండిక మేఘనా శ్రీలక్ష్మి చేసిన సాంప్రదాయ నృత్యం ప్రేక్షకులను అలరించింది. చిట్టి కుమారి ఆధ్వర్యంలో కోదండ రామ భజన మండలి సభ్యులు చేసిన భజనలు శ్రోతలను భక్తి సంద్రంలో ముంచెత్తాయి. రాత్రి పంచ వాయిద్యాలతో నక్షత్ర హారతి, మంత్రపుష్పాలతో కార్యక్రమాలు ముగిశాయి.

## అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ సత్యమ్మ అమ్మవారు



**నందిగామ, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** మండలంలోనీ పలు దేవీ ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు ఆదివారం అంబ ర్పేట గ్రామంలోని సత్యం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శన మిచ్చింది. భారీగా భక్తులు చేయడంతో ఆలయ ఈవో గెల్లి గోపి హరినాథ్ ఏర్పాట్లు పర్యవేషించారు.శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక శ్యామలంబ దేవి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరం, శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జగన్మాత శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది, కూడలి సంగమేశ్వర స్వామి ఆలయాలో పార్వతీ అమ్మవారుపల్లగిరి గట్టుపై టి శక్తి పీఠంలో త్రి మాతలు ఆలయాల్లో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా ప్రత్యేక అలంకారాలు అమ్మవార్లకు విశేష పుష్పార్చనలు కుంకుమార్చనలు ఖడ్గమాల శ్రీ చక్ర నవవర్ణార్చన, చండీ సయిత రుద్రహోమాది క్రతువులు వేదొక్తంగా నిర్వహించారు..పట్టణంలోని రెవిన్యూ కాలనలోని అంకమ్మ గుడిలో అంకమ్మ తల్లి,కనకదుర్గ దేవి ఆల యాల్లో అమ్మవార్లకు విశేష అర్చనలు కుంకుమ పూజలు జరిగాయి. పలుచోట్ల ఏర్పాటుచేసిన కనకదుర్గ విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాజ్యలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గీతామందిరంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాజ్యలక్ష్మీ అమ్మవారు బంతి పూల అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ముందుగా ధర్మకర్త శ్రీహరిబాబు, శ్రీకాంత్ దంపతులు అమ్మవారికి పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారికి సహస్ర నామాలతో కుంకుమ అర్చనలు, సువర్ణ పుష్పాలతో అర్చనలు చేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లలిత సహస్ర నామ సోత్ర, శ్రీలక్ష్మీ సహస్ర నామ సోత్ర పారాయణాలు చేయగా అర్చక స్వాములు దివి నరసింహామూర్తి, బాలకృష్ణమాచార్యులు, ఆదిత్యాలు భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

## లలిత త్రిపుర సుందరీ దేవిగా శ్రీ పైడమ్మ తల్లి దర్శనం



**పెడన, మేజర్ న్యూస్:** శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా గ్రామంలో పలు దేవాలయాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణల నేపథ్యంలో గ్రామంలో వేంచేసి ఉన్న పెడన పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఈ మేరకు తెల్లవారుజామునుండి పూజారి కార్యక్రమంలో నిర్వహించామని ఆలయ కార్యనిర్వాహణ అధికారి తిక్కిశెట్టి రామ్మోహన్రావు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి కోలవెన్ను దిలీప్ కుమార్ ప్రసన్నలక్ష్మి దంపతులచే ప్రత్యేక అలంకరణలతో పాటు పూజా ది కార్యక్రమాలు, కుంకుమ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించామన్నారు. అలాగే అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకున్న జస్టిస్ అరుణసారెక



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గమ్మ తల్లిని కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారెక దర్శించుకున్నారు. ఆలయ అధికారులు జిల్లా జడ్జికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

# ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు



**పాలు, మజ్జిగ, మంచినీళ్లు నిరంతరం సరఫరా.**

**వేగంగా కదులుతున్న క్యూలైన్లు**

**గౌరవ సీఎం చంద్రబాబు ఆదేశాలతో పటిష్టమైన ఏర్పాట్లు**

**నిరంతర పర్యవేక్షణలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణ, కలెక్టర్ డా. సృజన, ఈవో రామరావు**





**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా దేవి దసరా మహోత్సవాలు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వైభవంగా నిర్వహిస్తోంది. నాలుగో రోజు ఆదివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపురసుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్న గౌరవ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. క్యూలైన్లో పసిబిడ్డలతో వచ్చే భక్తులకు వేడివేడి పాలు సరఫరా చేస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో భక్తుల కోసం మజ్జిగ ప్యాకెట్లను, మంచినీరు బాటిల్స్ అందిస్తున్నారు. క్యూలైన్లో చంటి బిడ్డను చూసిన వాలంటీర్లు అడిగి మరీ వేడి వేడి పాలు అందిస్తున్నారు.

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ ఆదేశాలతో క్యూలైన్లో అవసరమైన చోట ఫ్యాన్లు ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. వికలాంగులు, వృద్ధులకు దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక మార్గాన వీల్ చైర్ లో వికలాంగులను, వృద్ధులను వాలంటీర్లు సహాయంతో లోపలికి తీసుకుని వెళ్లి అమ్మవారి దర్శనం చేయించి తిరిగి వీల్ చైర్లో తీసుకెళు న్నారు. వృద్ధులు వికలాంగులను ప్రత్యేకమైన వాహనాలలో కొండమీదికి తీసుకువచ్చి దర్శనం చేయించి తిరిగి సౌకర్యంగా పంపేలా ఏర్పాట్లు చేయడంతో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విఐపిలు వస్తున్నప్పటికీ సామాన్య భక్తుల దర్శనానికి ఇబ్బంది కలగకుండా క్యూ లైన్ ఆగకుండా ఏర్పాట్లు చేయాలని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు రాజశేఖర్ బాబు నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులకు ఏమైనా అసౌకర్యాల కలుగుతున్నాయా.. కలిగితే వాటిని ఎలా పరిష్కరించాలి అనే కోణంలో ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపడుతున్నారు. ఆలయ ఈవో రామరావు నిరంతరం ఆలయంలో వుంటూ అమ్మవారి పూజలు, భక్తులకు దర్శన ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఆదివారం కావడంతో భక్తులు తాకిడి ఎక్కువగా ఉన్నప్పటికీ అధికారులు,పోలీస్ సిబ్బంది, వాలంటీర్లు కలిసికట్టుగా భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా చక్కని వాతావరణం లో అమ్మవారిని దర్శించుకుని తిరిగి వారి వారి గమ్యస్థానానికి వెళు తున్నారు. నవరాత్రులు అన్ని రోజులుసౌకర్యవంతంగా ఏర్పాట్లు చేస్తామని అధికారులు చెబుతున్నారు.







# విశాఖ ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం చేసిన త్యాగాలను మరచిపోవద్దు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** '32 మంది బలిదానాలు, 16 వేల మంది నిర్వాసితుల త్యాగాలు, 24 వేల ఎకరాలు భూ సేకరణతో ఏర్పాటైన పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్. ఈ పరిశ్రమ కోసం అంతమంది చేసిన త్యాగాలను ఎవరూ మరచిపోకూడదు. వారి త్యాగాలతో ఏర్పడిన పరిశ్రమను కాపాడుకోవాలనే భావోద్వేగం ప్లాంట్ లో పని చేసే ప్రతి ఒక్కరితోపాటు కార్మిక, ఉద్యోగ సంఘాల నేతల్లో కూడా ఉండాల'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ పరిశ్రమను కాపాడుకొనేందుకు కార్మికులు, ఉద్యోగులు, భూ నిర్వాసితులు తెలియచేసిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఆదివారం సాయంత్రం విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించిన వివిధ కార్మిక సంఘాలు, ఉక్కు పరిరక్షణ సంఘాల ప్రతినిధులు పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ కాకుండా కాపాడాలని ఆ ప్రతినిధులు కోరారు. 12,500 మంది ఉద్యోగులు, 14 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని, వారికి కొద్ది నెలలుగా పలు అలవెన్సులు కూడా అందటం లేదని తెలిపారు. తమ ఆవేదనను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఆ రోజే అందరూ కలసి వచ్చి ఉంటే...**

పవన్ కళ్యాణ్ స్పందిస్తూ 'పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ బతకాలని కోరుకొనేవాడిని. అలాగే సహకార విధానంలో ఉన్నవి నిలబడాలని ఆకాంక్షిస్తాను. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయాలనే ప్రతిపాదన వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్ళి మాట్లాడాము. కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాని కలిసి ఎన్ని త్యాగాలు, పోరాటాలతో ఈ పరిశ్రమ ఏర్పాటైందో తెలిపాము. విశాఖ స్టీల్ ప్లాంట్ దగ్గర సభ నిర్వహించి ఉద్యోగ, కార్మిక సంఘాలు అన్నీ ఒక తాటిపైకి వచ్చి అఖిల పక్షంతో కేంద్రం దగ్గరకు వెళ్ళి విజ్ఞాపన ఇద్దాము అని చెబితే ఎవరూ ముందుకు రాలేదు. ఆ రోజే అందరూ కలసి వచ్చి ఉంటే ఇప్పుడు ఇంత ఆందోళన చెందాల్సి ఉండేది కాదు.

ప్రస్తుతం మీ ఆందోళనను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తాము. విశాఖ ఉక్కును నిలబెట్టుకొనేందుకు కార్మిక, ఉద్యోగ సంఘాల తరపున మీరు చేసే ప్రతిపాదనలు వివరించాలి. అదే విధంగా మన వైపు నుంచి ఉన్న ఇబ్బందులను కూడా మనం తెలుసుకొని సరిదిద్దుకోవాలి' అని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసే వివరాలపై వారితో చర్చించి నివేదికను రూపొందించారు. ఈ సందర్భంగా డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ను ప్రయివేటీకరణ కాకుండా ఎలా కాపిండింది వివరించారు.

**స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామన్నారా?**

ఈ సందర్భంగా చర్చల్లో పవన్ కళ్యాణ్ కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడుతూ 'నాటి ముఖ్యమంత్రి విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామని మీ ముందు ప్రతిపాదించిన మాట నిజమేనా?' అని అడిగారు. ఆ ప్రతిపాదన వాస్తవమే అని ఆ నేతలు తెలిపారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఐ.ఎన్.టి.యూ.సి., బి.ఎం.ఎస్., సి.ఐ.టి.యు.సి., ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్, టి.ఎన్.టి.యూ.సి., డి.ఎస్.యు, యూ.ఎస్.ఈ, వి.ఎం.ఎస్.యూనియన్, యూత్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు, జనసేన పార్టీ పి.ఎ.సి. సభ్యులు కోన తాతారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, భీమిలి పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.

**పరిశ్రమను కాపాడుకోవాలనే భావోద్వేగం కార్మికులు, ఉద్యోగులు, వారి సంఘాల్లో ఉండాలి**

**ఉద్యోగులు, కార్మికులు, భూ నిర్వాసితులు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తాను**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రిలతో సమావేశమైన విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాల నాయకులు**

# 22, 23న అమరావతి డ్రోన్ సమ్మిట్-2024




దేశ వ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధుల హాజరు

రెండు రోజుల సదస్సును ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఔత్సాహికుల కొరకు డ్రోన్ హ్యాకథాన్

నేటి నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్స్

22న సాయంత్రం కృష్ణా తీరంలో అతి పెద్ద డ్రోన్ షో నిర్వహణ

అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 లోగో ఆవిష్కరణ, వెబ్ సైట్ ప్రారంభం

పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్ కుమార్

విజయవాడ మేజర్ న్యూస్: విజయవాడ ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రాష్ట్ర ఫైబర్‌నెట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆదివారం రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 22-23 తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 జాతీయ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే డ్రోన్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే డ్రోన్స్ రాజధానిగా మార్చాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని, సీఎం ఆశయాలకనుగుణంగా ఈ డ్రోన్ సదస్సు నిర్వహణ ఉంటుందన్నారు. 22వ తేదీన మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ సదస్సును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహననాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. రాష్ట్ర పెట్టుబ డులు, మౌలికసదుపాయల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి కూడా ఈ సదస్సులో పాల్గొంటారన్నారు.

డ్రోన్ టెక్నాలజీలో ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉన్న సాంకేతిక సదుపాయాలు, మనకు దైనందిన జీవితంలో, పాలనలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారా నికి వాటిని ఎలా ఉపయోగించాలనే దానిపై ఈ సదస్సులో మేథోమదనం జరుగుతుందన్నారు. ఈ సదస్సు కేవలం సదస్సులాగానే కాకుండా డ్రోన్ అప్లికేషన్స్ కు సంబంధించి ఏం చేయాలనేదానిపై ఒక ప్రణాళిక రూపొందిస్తామన్నారు. డ్రోన్ ద్వారా ఒక దృశ్యాన్ని చిత్రీకరించినప్పుడు దానికి సంబంధించి అనలిటికల్స్ ఇప్పుడు సరిగ్గా ఎక్కడా చేయడం లేదని దీనికి సంబంధించి ఏం చేయాలి అనే దానిపైన ఒక పరిష్కారం కనుగొనే దిశగా సదస్సు నడుస్తుందన్నారు. వరదలు వచ్చినప్పుడు అక్కడ ఎంత మేర నీరు ఉంది, నీటి లోపల ఏముంది, జన సమూహం ఉన్న చోట ఎంత మంది జన సమూహం ఉన్నారు, అందులో పురుషులెంతమంది, మహిళలెంతమంది, చిన్నపిల్లలెంతమంది ఉన్నారు లాంటి విశ్లేషణ చేసే సామర్థ్యం ఇంకా అందుబాటులోకి రాలేదన్నారు. ముంబాయి, మద్రాస్, తిరుపతి ఐఐటీ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల భాగస్వామ్యంతో ఇలాంటి సమస్యలపై డ్రోన్ కార్పొరేషన్ అధ్యయనం చేసి ఒక పరిష్కారం తీసుకొచ్చే దిశగా పనిచేస్తోందన్నారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ కు దాదాపు 1,000 మంది ప్రతినిధులు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరవుతారని తెలిపారు. 400 మంది డ్రోన్స్ రంగంలో అనుభవమున్న సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు కూడా హాజరవుతారన్నారు. ఈ సదస్సులో మన రాష్ట్రంలో డ్రోన్స్ రంగంలో ఉత్సుకత చూపే అన్ని విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థల సహకారం కూడా తీసుకుంటున్నామని తెలిపారు.

**5 వేల డ్రోన్స్ తో "డ్రోన్ షో"**

సదస్సులో భాగంగా 22వ తేదీ సాయంత్రం కృష్ణా నదీ తీరంలో భారీ ఎత్తున డ్రోన్ షో నిర్వహిస్తున్నట్లు సురేష్ కుమార్ వెల్లడించారు. ఇప్పటి వరకు దాదాపు 2500 డ్రోన్లతో దేశంలో ఇలాంటి ప్రదర్శన చేశారని, అయితే ఇప్పుడు అంతకు రెట్టింపు స్థాయిలో డ్రోన్ షోను ప్రతిష్ఠాత్మకంగా అమరావతిలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ షో తిలకించడానికి ప్రజలందరికీ ఆహ్వానం పలుకుతున్నామని, ఉచిత ప్రవేశం ఉందన్నారు. మన రాష్ట్రంలో తొలిసారిగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సు విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

**హ్యాకథాన్ నమోదు చేసుకోండి**

డ్రోన్ సమ్మిట్ సందర్భంగా ఔత్సాహికుల కోసం అమరావతి డ్రోన్ హ్యాకథాన్ నిర్వహిస్తున్నామని ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చని హ్యాకథాన్‌లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 15 వ తేదీలోపు ఔత్సాహికులు ఇందులో నమోదు చేసుకోవచ్చని, 20 వ తేదీలోపు నమోదు చేసుకున్న వారిలో నుండి విజేతలను ఎంపిక చేయనున్నామన్నారు. అమరావతి డ్రోన్ హ్యాకథాన్ లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ. 2 లక్షలు, తృతీయ బహుమతిగా 1 లక్ష నగదు బహుమతి అందిస్తామన్నారు. ఈ బహుమతులను సదస్సు ప్రారంభోత్సం రోజు ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహుకరిస్తామన్నారు. ఔత్సాహికులు ఈ వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. https://amaravatidronesummit.com

**లోగో ఆవిష్కరణ:**

అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024 లోగో, డ్రోన్ హ్యాకథాన్ లోగో, ఆహ్వాన పత్రికలను విడుదల చేసి, అమరావతి డ్రోన్ సమ్మిట్-2024కు సంబంధించిన వెబ్ సైట్‌ను సురేష్ కుమార్, దినేష్ కుమార్ లు ప్రారంభించారు.

# పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా టూరిజం పాలసీ



**విజయవాడ మేజర్ న్యూస్:** రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా నవంబర్‌లో టూరిజం పాలసీ విడుదల చేస్తామని, ఏప్రిల్ 2025 నుండి పాలసీ అమల్లోకి రానుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం విశాఖపట్నంలోని సర్క్యూట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి టూరిజం పాలసీకి సంబంధించి పలు అంశాలు వివరించారు. పర్యాటకులను ఆకర్షించేలా, స్టేక్ హోల్డర్లకు అనుకూలంగా ఉండేలా పాలసీ రూపకల్పనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వ పథకాలతో పర్యాటకాభివృద్ధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రత్యేక సహకారం అందించేందుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ముందుకు వచ్చారని తెలిపారు. సెప్టెంబర్ 2న బెంగుళూరులో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పర్యాటక మంత్రుల సదస్సులో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. వైజాగ్ లో జరగాల్సిన సమావేశం భారీ వర్షాలు, వరదల వల్ల బెంగుళూరులో జరిగిందని పేర్కొన్నారు. ఏపీలో పర్యాటక అభివృద్ధికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని తాను వెల్లడించానని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్ ద్వారా టెంపుల్ టూరిజాన్ని, స్వదేశీ దర్శన్ ద్వారా ఎకో, అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి చేయనున్నామని వెల్లడించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా నంద్యాల జిల్లా శ్రీశైలం, బాపట్ల జిల్లా సూర్యలంక, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలుపుతూ అఖండ గోదావరి, నంద్యాల జిల్లా సంగమేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఐకానిక్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. స్వదేశీ దర్శన్ లో భాగంగా విశాఖ సమీపంలోని లంబసింగి, బొర్రా గుహలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టులను పట్టాలెక్కించనున్నామన్నారు.

**పర్యాటక రంగానికి పెద్దపీట.. పరిశ్రమ హోదా:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు పర్యాటక రంగ అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన పర్యాటక శాఖ సమీక్షా సమావేశంలో సైతం రాష్ట్రంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేయాలని సూచించారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించడం శుభపరిణామమని పేర్కొన్నారు. పర్యాటకులను ఆకర్షించాలన్న ఉద్దేశంతో హాస్పిటాలిటీ, హోటల్ యాజమాన్యాల కోరిక మేరకు రాత్రి వేళలో 11, 12 గంటల వరకు హోటళ్ల కార్యకలాపాలు నిర్వహించుకునేలా ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం తెలిపిందన్నారు. టూరిజం సర్క్యూట్ ల ఏర్పాటు చేసి, ఆహ్లాదకరమైన వాతావరణంలో రిసార్టులు, ఇతర వసతి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించి మూడు నాలుగు రోజులు పర్యాటక ప్రాంతంలో పర్యాటకులు ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా టెంపుల్ టూరిజం కోసం వచ్చే యాత్రికులే 90 శాతానికి పైగా ఉంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, అడ్వెంచర్, వెల్ నెస్, అగ్రి టూరిజంలను కలుపుతూ సర్క్యూట్ లను అభివృద్ధి చేసి పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేలా ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. ఈ క్రమంలో తిరుపతి, శ్రీశైలం, బాపట్ల, గోదావరి జిల్లాల్లో, వైజాగ్ తీరంలో సర్క్యూట్ లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. తద్వారా ఆదాయం పెంపుకు కృషి చేస్తామన్నారు. టూరిజం పాలసీ ద్వారా పర్యాటక ప్రాంతాల్లో సరైన సదుపాయాల కల్పన, ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు రాయితీలు, వారిని ఆకర్షించేలా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ అంతేగాక ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్లు పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ ద్వారా పర్యాటకం అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో భోగాపురం సమీపంలోని అన్నవరంలో ఫైవ్ స్టార్ హోటల్ ఏర్పాటు చేసేందుకు ఒబెరాయ్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా తిరుపతి, రాజమహేంద్రవరం సమీపంలోని పిచ్చుకలంక తదితర 5 ప్రాంతాల్లో ఫైవ్ స్టార్ హోటళ్ల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

**రూ.500 కోట్లతో ఏపీకి మెగా ప్రాజెక్టు:** రూ.500 కోట్లతో ఏపీలోని అమరావతిలో మెగా ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.

**దక్షిణ భారతదేశంలోనే నెంబర్ 1 గోల్ఫ్ కోర్స్ ఏపీలో ఏర్పాటు చేసేందుకు కృషి :** రెండు రోజుల విశాఖ పర్యటనలో ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో వైజాగ్ ఓపెన్ గోల్ఫ్ టోర్నమెంట్ కు హాజరయ్యానని, ప్రైజ్ ల ప్రదానం కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు. గతంలోనే చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు వారికి గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు దాదాపు 8 ఎకరాల స్థలం కేటాయించారన్న విషయం గుర్తుచేశారు. ఏపీలోనే కాదు దక్షిణ భారతదేశంలోనే నెంబర్ వన్ గోల్ఫ్ కోర్స్ గా తీర్చిదిద్దుతామని తెలిపామన్నారు. గోల్ఫ్ ను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకంగా అభివృద్ధి చెందించాలన్నది తమ ఉద్దేశమని ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో పేర్కొన్నారని గుర్తు చేశారు. అమరావతిలో కూడా గోల్ఫ్ కోర్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. గోల్ఫ్ కోర్సుల విషయంలో ఇండియాలో 5వ స్థానంలో ఉన్నామని తెలిపారు. అదే విధంగా రాజధాని అమరావతిలో రివర్ ఫ్రంట్ పొడవునా పర్యాటక ప్రాజెక్టులను నెలకొల్పేందుకు సీఎం ఆమోదం తెలిపారన్నారు. త్వరలోనే కాన్ క్లేవ్ ఏర్పాటు చేసి పెట్టుబడిదారులను ఆహ్వానిస్తామన్నారు.

**గడిచిన ఐదేళ్లలో కుంటుపడిన పర్యాటక రంగం..దిద్దుబాటు చర్యలకు ఆదేశం**

గత ప్రభుత్వ అనాలోచిత విధానాలు, అక్రమాల వల్ల పర్యాటక రంగం కుంటుపడిందని విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక మంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ను విమర్శించేందుకు తపన పడ్డారే తప్ప పర్యాటక ప్రాజెక్టులను వృద్ధి చేయాలన్న ఆలోచన చేయలేదన్నారు. యాత్రి నివాస్ ఆగస్ట్ 31 నాటికి ప్రజలకు అందుబాటులోకి రావాలని కానీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నత్తనడకన సాగుతోందన్నారు. ఈ క్రమంలో యాత్రినివాస్ కు మరిన్ని నిధులు సమకూర్చి అభివృద్ధిని వేగవంతం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ విషయమై రేపు విజయవాడలో సమీక్ష నిర్వహించి త్వరగా వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్, అటవీ శాఖ అనుమతులతో ఎంవీ మా షిప్ ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి, అటవీ శాఖతో సమన్వయం చేసుకొని జంగిల్ బెల్ ను వినియోగంలోకి తెస్తామన్నారు. సినిమల ద్వారా రాష్ట్ర పర్యాటకానికి ప్రాచుర్యం తీసుకురావాలని భావిస్తున్నామన్నారు. టూరిజం మీద లఘు చిత్రాల ద్వారా అవగాహన, ఆసక్తి కల్పిస్తామన్నారు. జనవరిలో విశాఖ ఉత్సవ్, బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు చర్యలు చేపడతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం

## యువనాయకులు మండలి వెంకట్రామ్



**కోడూరు, మేజర్ న్యూస్ :** అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటామని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం కోడూరు మండలం లింగారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని నక్కవాని దారిలో అగ్నిప్రమాద బాధితుడు, జనసైనికుడు పచ్చా వీరబాబును వెంకట్రామ్ పరామర్శించి తమవంతు సహాయం అందచేశారు. రూ.5వేలు ఆర్థిక సహాయం, కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందచేశారు. ప్రమాదంలో గాయపడిన గేదెలను పరిశీలించి వాటికి అందిస్తున్న చికిత్స, వాటి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబం కోలుకునేందుకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ నాయకుడు చిట్టిప్రోలు ఉత్తేజ్ తనవంతుగా రూ.5వేలతో నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలను వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. బాధితులకు తమ వంతు సహాయం అందిస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులను ఈ సందర్భంగా వెంకట్రామ్ అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, జనసేన పార్టీ కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, కూటమి నాయకులు యర్రంశెట్టి దామోదర్, కోట సుబ్బారావు, కడవకొల్లు నాంచారయ్య, మద్దారి కాంతారావు, తోట సోమశేఖర్, గోగినేని సోమశేఖర్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, బచ్చు వెంకటేష్, జరుగు పోతరాజు, నాగ అనసూరయ్య, సనకా జగన్, చందు రామయ్య, అప్పికట్ల వినోద్, లతీఫ్ పాల్గొన్నారు.

### సైకిల్ అందజేసిన జనసేన నేత బచ్చు శ్రీహరి

మండల పరిధిలోని నక్క వాని దారి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వస్వం కోల్పోయిన పచ్చ వీరబాబు కుటుంబానికి అవనిగడ్డ మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, వారి తనయుడు బచ్చు నితిన్ 7000 రూపాయలు విలువచేసే నూతన సైకిల్ ను అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటనాథ్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంతో వీరబాబు సర్వస్వం కోల్పోయాడని, దాతలు అందరు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని నేను కూడా మంచాలను వీరబాబు కుటుంబానికి అందజేస్తానని ఆయన అన్నారు. అవనిగడ్డ మండల పార్టీ



ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి స్పందించి సైకిల్ ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి లంకె యుగంధర్ రావు, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యర్రం శెట్టి దామోదర్ రావు,టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, కోట సుబ్బా



రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, అవనిగడ్డ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భోగి రెడ్డి నాగేశ్వరరావు, మత్తి సుబ్రమణ్యం, మాజీ నీటి సంఘాల అధ్యక్షులు పోతబోయిన సీతారత్న సాయిబాబు, జరుగు పోతురాజు, ముల్ల పూడి జీవన్, అప్పి కట్ల అంకబాబు, ముల్లపూడి మహేష్, జరుగు లక్ష్మణ తాత శ్రీరామ్ మూర్తి, పలువురు జనసేన నేతలు పాల్గొన్నారు.

### రైస్ బాగ్ నిత్యవసర సరకులు అందజేసిన కూటమి నాయకులు



మండలంలో లింగంపాలెం పంచాయితీ నక్క వందారి గ్రామం పచ్చ పచ్చ వీరబాబు ఇల్లు కాలిపోవటం జరిగింది. స్పందించి మహా కూటమి నాయకులు ఆధ్వర్యంలో బాడిగ రాంగోపాల్ (బాక్సర్), కొలా కృష్ణారావు(త్రినాథ్ మెకానికల్ వర్క్స్ అభినేత,డీజీపీ మారుతి, ఆధ్వర్యంలో 25 కేజీ రైస్ బాగ్ నిత్యవసర సరుకులు అందజేయడం జరుగుతుంది.





### ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జగ్గయ్యపేట మేజర్ న్యూస్ : పెనుగంచిప్రోలు గ్రామంలో ఎంపీపీ స్కూల్ లో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య చొరవతో విజయవాడ స్రవంతి హాస్పటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అన్ని రకాల విభాగాలకి సంబంధించిన రోగులకి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.బి ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రామకోటి తీర్థంలో కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**నందిగామ, అక్టోబర్ 6, మేజర్ న్యూస్:** జాతీయ మాతగా గోమాతను ఆమోదించి చట్టం చేయమని ఉత్తరాఖండ్ జ్యోతిర్మఠ్ పీఠాధిపతులు పరమపూజ్య జగద్గురు శంకరాచార్య స్వామి శ్రీ అవిముక్తేశ్వర సరస్వతి స్వామి వారు భారతదేశ పర్యటన చేస్తూ పదవ తేదీన విజయవాడ బి ఆర్ టి ఎస్ రోడ్ లో కల శృంగేరి పీఠం వారి రామకోటి తీర్థంలో మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు వారి అనుగ్రహ భాషణం ను జాతికి అందజేస్తారు. ఈ కార్యక్రమానికి స్వామి వారిని స్వాగతం చేయుటకు ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని మర్యాదపూర్వకంగా కలిసి గో ధ్వజ,గో ప్రతిష్టాపన రిసెప్షన్ కమిటీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు, కొమరగిరి వాచస్పతి, వందేమాతరం అశోక్, తొర్లికొండ సీతారామయ్య,వల్లి, కల్పన నందిరాజు, అనురాధ వేమూరి, సీతామహాలక్ష్మి, పెండ్యాల సుబ్బారావు, రాజా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### అనుమతించిన సమయంలోనే బీచ్ వద్దకు వెళ్లాలి..!





**కోడూరు, మేజర్ న్యూస్ :** హంసలదీవి బీచ్ వద్దకు వచ్చు సందర్శకులు మెరైన్ పోలీస్ వారు అనుమతించిన సమయంలోనే బీచ్ వద్దకు వెళ్లాలని పాలకాయ తిప్ప మెరైన్ సిఐ సురేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం బీచ్ ఎంట్రన్స్ గేటు వద్ద ప్రత్యేక బ్యానర్ ఏర్పాటు చేసి బీచ్ వద్దకు వచ్చు పర్యాటకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకే బీచ్ వద్దకు పర్యటకులను అనుమతిస్తున్నట్లు తెలిపారు. బీచ్ వద్ద చిన్న పిల్లలను వదలరాదని, లోతైన ప్రాంతంలో స్నానాలు ఆచరించరాదని సూచించారు.

# కాశి అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు శ్రీ కొండాలమ్మ దర్శనం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారు ఆదివారం శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు విశేష సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించారు. ఆలయ ఈవో ఏ కొండలరావు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీ కొండాలమ్మ అమ్మవారు ఆదివారం శుద్ద చతుర్ది ఉదయం ప్రాతఃకాలార్చన అనంతరం, ఉదయం 9 గంటలకు సహస్రనామ కుంకుమార్చన, సమస్త వ్యవసాయాభివృద్ధి, వ్యాపారాభివృద్ధికి, శ్రీ మేధాసూక్త మూర్తి, సుదర్శనం శ్రీ అమ్మవారి మూల మంత్ర హవనములు, భక్తుల సకల అభివృద్ధికి శ్రీ మేధా దక్షిణామూర్తి సుదర్శన హోమం అత్యంత వైభవముగా నిర్వహించారు. మద్యాహ్నం నటరాజ భక్త సమాజం, మంగళాపురం వారిచే భజనా కార్యక్రమం జరిగింది. మద్యాహ్నం శ్రీ గీతా భక్త సమాజం, చింతలమాడ వారిచే భజనా కార్యక్రమంజరిగింది. సాయంత్రం శ్రీ బాల రాజేశ్వరి కూచిపూడి నృత్యాలయం రాజమహేంద్రవరం వారిచే నిర్వహించిన శ్రీ హేమాద్రి బద్రీనాథ్ శిష్య బృందం వారి కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. శ్రీ ఎన్టీఆర్ కళా పరిషత్ చల్లపల్లి వారిచే సినీ స్టేజి యాక్ట ర్ల కాంబి నేషన్ లో వివిధ కార్యక్రమములు భక్తుల్ని విశేషంగా అలరించాయి. ఆలయ ఈవో ఏ.కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం అమ్మవారి దర్శనార్దం విచ్చేసిన భక్తులకు గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వర రావు, గుడ్లవల్లేరు ఎస్సై సత్యనారాయణ వారి సిబ్బందితో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.గుడ్లవల్లేరు ఎస్సై సత్యనారాయణ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమములో పాల్గొన్నారు.గతంలో శ్రీ అమ్మవారి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన కానూరి సురేశ్ బాబు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అమ్మ వారి దేవస్థానంలో నేడు అనగా ఐదవ రోజు జరిగే కార్యక్రమాలు యధావిధిగా జయప్రదం చేయాలని ఆలయ ఈవో ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.



18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999